# రుంజల వారు

ఆంధ్ర దేశంలో కంసాలి వాళ్ళని ఆశ్రయించి, వారి మీద ఆధారపడిన కళాకారులే రుంజల వారు. వీరి ముఖ్య వాయిద్యం "రుంజ" కావటం వల్ల వారికి ఆ పేరు వచ్చింది అని మిత్రుడు శ్రీనివాసాచారి చెప్పాడు.

ఈ రుంజల వారు జట్లు జట్లుగా ఏర్పడి విశ్వకర్మ పురాణాన్ని గానం చేసి పారితోషికాలు పొందుతూ ఉంటారు అట. ఒక్కో జట్టులో పది నుంచి పన్నెండు మంది దాకా ఉంటారు అని తెలిసింది. రుంజ వాయిద్య సంగీతం అద్భుతంగా , ఉత్తేజభరితంగా ఉంటుంది అని వినికిడి.

కంసాలి వారి ఇళ్ళల్లో పుత్ర/పుత్రికా జననం అయినప్పుడు, దీపావళి పండగ అప్పుడు, మరి ఏవేని దైవ సంబంధమయిన శుభకార్యాలు జరిగేటప్పుడు వీరిని ప్రత్యేకంగా పిలిపించి విశ్వకర్మ పురాణం తన బాల్యంలో చెప్పించుకునే వాళ్ళము అని శ్రీనివాసాచారి చెప్పాడు.

ఇప్పుడు ఈ కళాకారులు చాలా మటుకు లేరు అని , ఉన్న వాళ్ళు కూడ ముదుసలులు అయిపోయి ఈ కళ మరుగున పడిపోతోంది అని ఆవేదన వ్యక్తం చేసాడు.

Keywords: runjala vAru, runja, viSwa brAhmaNulu, kamsAli vAru, kaLAkArulu



PDF created with pdfFactory trial version www.pdffactory.com